అటువంటి సమయం వస్తుంది మరియు కార్యంలోకి వస్తుంది. క్రొత్త క్రొత్త పిల్లల కోసమే బాప్‌దాదా ఇప్పటి వరకు సాకారమిలనం యొక్క పాత్రను అభినయిస్తున్నారు కానీ ఇది కూడా ఎంత వరకు? అందరు సంతోషంగా, సంతుష్టంగా ఉన్నారా? బయటి ఇళ్ళల్లో ఉండటంలో కూడా సంతోషంగా ఉన్నారా? ఇది కూడా డ్రామాలో పాత్ర. ఆబూ అంతా మాది అయిపోతుంది అంటారు అది ఎలా అవుతుంది? మొదట మీరు పాదమైతే పెట్టండి అప్పుడు ధర్మశాలల పేరుతో ఉన్న ఇవన్నీ మీవి అయిపోతాయి. చూడండి విదేశాలలో ఇప్పుడు కూడా ఆవిధంగా జరుగుతుంది కదా! చర్చి సరిగ్గా నడవక దానిని బ్రహ్మకుమారీలకు ఇచ్చేసారు. అదేవిధంగా పెద్దపెద్ద స్థానాలు ఏవైతే ఉన్నాయో వాటిని నడిపించలేక తీసుకోమని మీకే అవకాశం ఇస్తారు. ఇలా ప్రతి చోట బ్రాహ్మణులు అడుగు పెట్టడంలో కూడా రహస్యం ఉంది. బ్రాహ్మణులు ఉండాల్సిన పాత్ర డ్రామాలో ఉంది. అంతా మీదైపోయినప్పుడు ఏంచేస్తారు? మీరే సంభాళించండి, మమ్మల్ని కూడా మీరే సంభాళించండి, ఆశ్రమాన్ని కూడా మీరే సంభాళించండి అని వారికి వారే అంటారు కనుక ఏ సమయంలో ఏ పాత్ర లభించిందో దానిలో రాజీ అయ్యి అభినయించండి. మధువననివాసీయులు మరియు టీచర్స్ అందరు క్రింద వింటున్నారు. వినటం ద్వారా కలుసుకుంటున్నారు. టీచర్స్ మరియు మధువననివాసీయులకి సేవకి ప్రత్యక్షఫలంగా అందరి సంతుష్టత యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. బ్రాహ్మణాత్మల యొక్క లేదా బాబా యొక్క ఈ ఆశీర్వాదాలు మరింత సహాయం రూపంలో మీకు పని చేస్తాయి. బ్రాహ్మణాత్మల యొక్క మనస్సు యొక్క ఆశీర్వాదాలు తక్కువైనవి కాదు.

మిలనం జరుపుకునే నలువైపుల ఉన్న పిల్లలకు, జ్ఞానరత్నాలను ధారణ చేసేటందుకు ఛాత్రకులైన ఆత్మలకు, ఆకారిరూపంలో లేదా సాకారరూపంలో మిలన మేళా జరుపుకునే శ్రేష్టాత్మలకు, సదా సర్వఖజానాలను సఫలం చేసుకుని సఫలతా స్వరూపంగా అయ్యే ఆత్మలకు, సదా నా బాబా అనుకుంటూ హద్దులోని నాది అనేది ఏదీ అంశమాత్రంగా కూడా ఉంచుకోని బేహద్‌వైరాగి ఆత్మలకు, సదా ప్రతి సమయము విధి ద్వారా సంపూర్ణత యొక్క సిద్ధిని ప్రాప్తింపచేసుకునే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హృదయసింహాసనాధికారి మరియు విశ్వసింహాసనాధికారి అయ్యేటందుకు సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి ..10-4-91

అవ్యక్త బాప్‌దాదా తన హృదయసింహాసనాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు విశ్వానికి యజమాని తన పిల్లలు మరియు యజమానులను చూస్తున్నారు. పిల్లలందరు ఈ సమయంలో కూడా స్వయానికి యజమానులు మరియు అనేక జన్మలు విశ్వానికి యజమానులు. పరమాత్మ పిల్లలు, యజమానులుగా అవుతున్నారు. బ్రాహ్మణాత్మలు అంటే యజమాని ఆత్మలు. ఈ సమయంలో సర్వ కర్మేంద్రియాలకు యజమానులు, ఆధీనఆత్మలు కాదు. అధికారులు అంటే యజమానులు. కర్మేంద్రియాలకు వశీభూతం అయిన వారు కాదు అందువలన పిల్లల నుండి యజమానులు. పిల్లలై ఈశ్వరీయనషా అనుభవం చేసుకుంటున్నారు మరియు స్వరాజ్యం యొక్క యజమాని స్థితి యొక్క నషా కూడా అనుభవం చేసుకుంటున్నారు.

Created by Universal Document Converter

నషా. నషాకు గుర్తు - అవినాశి, ఆత్మిక సంతోషం. సదా మిమ్మల్ని మీరు విశ్వంలో అదృష్టవంతమైన ఆత్మలుగా అనుభవం చేసుకుంటున్నారా? ఓహో నా శ్రేష్టభాగ్యం! అంటే శ్రేష్ట అదృష్టం! అని అనుకుంటున్నారా? అదృష్టవంతులు కూడా మరియు సదా సంతోషం యొక్క ఆహారం తింటున్నారు మరియు తినిపిస్తున్నారు కూడా. వెనువెంట సంతోషం యొక్క ఊయలలో ఊగుతూ ఉన్నారు. ఇతరులకు కూడా సంతోషం యొక్క మహాదానం ఇచ్చి అదృష్టవంతులుగా తయారుచేస్తున్నారు. ఇటువంటి అమూల్య వజ్రతుల్య జీవితం తయారు చేసుకునేవారు. తయారైపోయారా లేక ఇప్పుడు తయారవ్వాలా? బ్రాహ్మణజీవితం అంటేనే సంతోషంలో ఉండటం మరియు సంతోషం యొక్క ఆహారం తినటం మరియు సంతోషమనే ఊయలలో ఊగటం. ఈవిధమైన బ్రాహ్మణులే కదా? సంతోషం లేకపోతే ఇక జీవితం ఏమిటి! సంతోషమే జీవితం. సంతోషం లేకపోతే బ్రాహ్మణజీవితమే లేదు. సంతోషంగా ఉండటమే జీవించడం.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క పుణ్యఖాతాను చూస్తున్నారు. ఎందుకంటే మీరందరు పుణ్యాత్మలు. అనేక జన్మలకు పుణ్యఖాతాను జమ చేసుకుంటున్నారు. రోజంతటిలో ఎంత పుణ్యం జమ చేసుకున్నారో స్వయం పరిశీలన చేసుకోవచ్చు. 1. దానం చేయటం 2. పుణ్యం చేయటం. దానం కంటే పుణ్యానికి ఎక్కువ గొప్పతనం ఉంది. పుణ్యకర్మ అంటే నిస్వార్థసేవాభావం యొక్క కర్మ. పుణ్యకర్మ అనేది చూపించడానికి చేయరు, మనస్సుతో జరుగుతుంది. కానీ దానం చూపించడానికి చేయవచ్చు, మనస్సుతో కూడా చేయవచ్చు. పుణ్యకర్మ అంటే అవసర సమయంలో ఏ ఆత్మకైనా సహయోగి అవ్వటం అంటే కర్మలోకి రావటం. పుణ్యకర్మ చేసే ఆత్మకు అనేకాత్మల మనస్సు నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. కేవలం నోటితో ధన్యవాదాలు లేదా అభినందనలు తెలుపరు కానీ మనస్సు యొక్క ఆశీర్వాదాలు గుప్తరూపంలో జమ అవుతాయి. పుణ్యాత్మ, పరమాత్మని ఆశీర్వాదాలు, ఆత్మల ఆశీర్వాదాల ప్రత్యక్షఫలంతో నిండుగా ఉంటుంది. పుణ్యాత్మ యొక్క వృత్తి, దృష్టి ఇతరాత్మలకు కూడా ఆశీర్వాదాలను అనుభవం చేయిస్తాయి. పుణ్యాత్మ యొక్క ముఖంలో సదా ప్రసన్నత, సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. పుణ్యాత్మ తనకు లభించిన ప్రాప్తి ఆధారంగా అభిమానము మరియు అవమానానికి అతీతంగా ఉంటుంది. ఎందుకంటే వారు నిండు చక్రవర్తిలా ఉంటారు. అభిమానము మరియు అవమానంతో నిశ్చింతాచ్రకవర్తిగా ఉంటారు. పుణాత్మ తన పుణ్యశక్తితో స్వయం యొక్క ప్రతి సంకల్పాన్ని, ప్రతి సమయం యొక్క పరిస్థితిని, ప్రతి కర్మను సఫలం చేసుకునే వారిగా ఉంటారు. పుణ్యఖాతా జమ అవుతుంది. జమకు గుర్తు - వ్యర్థం సమాప్తం. అటువంటి పుణ్యాత్మయే విశ్వరాజ్య సింహాసనాధికారిగా అవుతుంది. కనుక మీ ఖాతాను పరిశీలించుకోండి - ఇటువంటి పుణ్యాత్మగా ఎంత వరకు అయ్యాను? ఒకవేళ అందరు పుణ్యాత్మలేనా అని అడిగితే అందరు అవును అంటారు కదా! అందరూ పుణ్యాత్మలే కానీ నెంబర్‌వారీగానా లేక అందరు మొదటినెంబరేనా? నెంబర్‌వారీ కదా! సత్యయుగం, త్రేతాయుగం యొక్క సింహాసనంపై ఎంతమంది కూర్చుంటారు? అందరు కలిసి కూర్చుంటారా? కనుక నెంబర్‌వారీగా ఉంటారు కదా! నెంబర్ ఎందుకు తయారవుతుంది, కారణం ఏమిటి? పిల్లల యొక్క ఒక విశేషవిషయాన్ని బాప్‌దాదా పరిశీలన చేసారు. మరియు ఆ విషయమే నెంబర్‌వన్ అవ్వటంలో విఘ్నం వేస్తుంది. ఇప్పుడు ఈ తపస్యాసంవత్సరంలో అందరి లక్ష్యం సంపూర్ణంగా అవ్వాలనా లేదా నెంబర్‌వారీగా అవ్వాలనా? సంపూర్ణంగా అవ్వాలనే కదా!

Created by Universal Document Converter

మీరందరు ఒక స్లోగన్ చెప్తారు మరియు వ్రాసి కూడా పెడ్తారు. అదేమిటంటే – సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి. దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి. ఇది పక్కా స్లోగన్. అయితే ఫలితంలో ఏం చూసారు? దు:ఖం ఇవ్వకూడదు అనే విషయంలో ఎక్కువమందికి ధ్యాస ఉంది, సగం స్లోగన్‌లో బావున్నారు కానీ తీసుకునే విషయంలో అంటున్నారు – వారు ఇచ్చారు అందువలనే ఇలా అయ్యింది, వారు ఇలా అన్నారు. వీరు అలా అన్నారు అందువలనే ఇలా జరిగింది అని తీర్పునిస్తున్నారు. తమకు తామే న్యాయవాదియై తమ కేసుని తామే వాదిస్తున్నారు. సగం స్లోగన్‌పై ధ్యాస బావుంది మిగతా సగం స్లోగన్‌పై ధ్యాస పెట్టాలి. సగం వరకు ధ్యాస పెట్టారు మిగతా సగం స్లోగన్‌పై నామమాత్రపు ధ్యాస ఉంది. వారు ఇచ్చారు సరే కానీ మీరెందుకు తీసుకున్నారు? తీసుకోండి అని మీకు ఎవరు చెప్పారు? దు:ఖం తీసుకోండి, దు:ఖంతో జోలె నింపుకోండి అనేది బాబా శ్రీమతమా? కనుక దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి; అప్పుడే పుణ్యాత్మ అవుతారు, తపస్వి అవుతారు. తపస్వి అంటే పరివర్తన కనుక వారు ఇచ్చిన దు:ఖాన్ని కూడా మీరు సుఖరూపంలో స్వీకరించండి. పరివర్తన చేయండి అప్పుడే మిమ్మల్ని తపస్వి అంటారు. నిందను ప్రశంసగా భావించండి, అప్పుడే పుణ్యాత్మ అంటారు. జగదాంబ తల్లి సదా పిల్లలకు ఇదే పాఠం పక్కా చేయించారు – నిందించే మరియు దు:ఖం ఇచ్చే ఆత్మను కూడా మీరు దయాస్వరూపంతో, దయాదృష్టితో చూడండి. నిందించారు అనే దృష్టితో చూడకండి. వారు నిందిస్తే మీరు పువ్వులు జల్లండి. అప్పుడు పుణ్యాత్మ అంటారు. గ్లాని చేసేవారిని మనస్సుతో హత్తుకోండి, బాహ్యంగా కాదు, మనస్సుతో. పుణ్యఖాతా జమ అవ్వటంలో ఈ విషయమే విఘ్నరూపంగా అవుతుంది. నేను దు:ఖం తీసుకోకూడదు అనకోండి. ఇవ్వటం అయితే ఇవ్వనేకూడదు కానీ తీసుకోకూడదు కూడా. మంచి వస్తువు కానప్పుడు ఆ మురికి తీసుకుని ఎందుకు జమ చేసుకుంటున్నారు? ఎక్కడ దు:ఖం తీసుకున్నారో అక్కడ మురికి జమ అయ్యింది. మురికి నుండి ఏమి వస్తాయి? పాపం యొక్క అంశరూపి పురుగులు వస్తాయి. ఇప్పుడు పెద్ద పాపాలు అయితే చేయటంలేదు కదా! ఇప్పుడు పాపం యొక్క అంశం ఉండిపోయింది. కానీ అంశం కూడా ఉండకూడదు. కొంతమంది పిల్లలు చాలా మధురాతిమధుర విషయాలు చెప్తున్నారు, ఆత్మికసంభాషణ అయితే అందరు చేస్తారు కదా? ఒక స్లోగన్ అయితే అందరికీ పక్కా అయిపోయింది – " అనుకోలేదు కానీ అయిపోతుంది". మీరు అనుకోనప్పుడు ఎవరు అనుకుంటున్నారు? అయిపోయింది అని ఎవరంటున్నారు? మరో ఆత్మ ఏదైనా ఉంది! జరగకూడదు కానీ జరిగిపోయింది అని ఎవరు అంటున్నారు? మరో ఆత్మ ఏదైనా అంటుందా లేక మీరే అంటున్నారా? ఈ విషయాల కారణంగానే తపస్సు సిద్ధించడంలేదు. ఏది చేయకూడదో అది చేయకూడదు, ఏది జరగకూడదో అది జరగకూడదు – ఇదే పుణ్యాత్మకు గుర్తు. బాప్‌దాదా దగ్గరికి రోజూ పిల్లల యొక్క ఇటువంటి కథలు చాలా వస్తాయి. వింటూనే ఉండాలి అనిపించేటంత ఆసక్తికర కథలను చెప్తారు. కొంతమందికి పెద్ద కథలు చెప్పే అలవాటు, కొంతమంది చిన్న కథలు చెప్తారు. కానీ కథలైతే చాలా చెప్తారు. ఈరోజు ఈ సంవత్సరం యొక్క అంతిమమిలనం కదా! భక్తిమార్గంలో కూడా నదిలో మునకలు వేస్తూ ఏదోక సంకల్పం తప్పక చేస్తారు, ఏదొకటి స్వాహా చేస్తారు లేదా స్వార్థంతో ఏదొకటి కోరుకుంటారు. కనుక ఈ తపస్యా సంవత్సరంలో ఈ సంకల్పం చేయండి – రోజంతా సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా పుణ్యాత్మ అయ్యి

Created by Universal Document Converter

పుణ్యం చేస్తాను అని. పుణ్యానికి గుర్తు చెప్పాను కదా - పుణ్యానికి ప్రత్యక్షఫలంగా ప్రతి ఆత్మ నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. కనుక ప్రతి సంకల్పంలో పుణ్యం జమ అవ్వాలి, మాటలో ఆశీర్వాదాలు జమ అవ్వాలి. సంబంధ,సంపర్కాల ద్వారా మనస్సు నుండి సహయోగం యొక్క ఆశీర్వాదాలు రావాలి - దీనినే తపస్సు అంటారు. ఇటువంటి తపస్సే విశ్వపరివర్తనకు ఆధారం అవుతుంది. ఈ ఫలితం ఆధారంగా బహుమతి లభిస్తుంది. మరలా ఇక ఇలా అయిపోయింది.... అంటూ కథలు చెప్పకండి. మొదటి బహుమతి టీచర్స్ తీసుకోవాలి మరియు మధువననివాసీయులు కూడా తీసుకోవాలి. ఎందుకంటే మధువనం మరియు టీచర్స్ యొక్క అల ప్రవృత్తి వారి వరకు మరియు ఈశ్వరీయ విద్యార్ధుల వరకు సహజంగా చేరుకుంటుంది. మీరందరు ముందు నెంబరే తీసుకుంటారు. ఇప్పుడు చూస్తాను - బహుమతి తీసుకోవడానికి ఎవరెవరి పేరు ఉంటుందో! టీచర్స్ పేరు వస్తుందో లేదా మధువననివాసీయులది వస్తుందో లేదా విధ్యార్ధులది వస్తుందో చూస్తాను. డబల్‌విదేశీయులు కూడా తీవ్ర పురుషార్ధం చేస్తున్నారు. బాప్‌దాదా దగ్గర బహుమతులు చాలా ఉన్నాయి, ఎంతమంది కావాలంటే అంతమంది తీసుకోవచ్చు. బహుమతులకు లోటు లేదు. భండారా నిండుగా ఉంది. మంచిది. అందరు మేళాకి వచ్చారు. మేళా బావుందా లేదా కష్టంగా అనిపించిందా? వర్షం కూడా మీకు స్వాగతం చెప్పింది అంటే ప్రకృతికి కూడా మీరంటే ప్రేమ. భయపడలేదు కదా! బ్రహ్మాభోజనం అయితే మంచిగా లభించింది కదా! 63 జన్మల నుండి ఎదురుదెబ్బలు తిన్నారు. ఇప్పుడైతే గమ్యం దొరికింది కదా! మూడు అడుగుల స్థలం అయితే లభించింది కదా! ఇంత పెద్దహాల్ తయారుచేసారు అంటే హాల్ యొక్క శోభను మీరు పెంచారు కదా! హాలుని కూడా సఫలం చేసారు , ఎవరికీ కష్టం కలుగలేదు కదా! కానీ ఇలా మేళాలు చేస్తూ ఉంటే రచనతో పాటు సాధనాలు కూడా వెనువెంటే వచ్చేస్తాయి. మంచిది.

**పిల్లల నుండి యజమానులుగా అయ్యే శ్రేష్టాత్మలకు, సదా ప్రతి అడుగులో పుణ్యఖాతాను జమ చేసుకునే పుణ్యాత్మలకు, సదా హృదయసింహాసనాధికారి మరియు విశ్వసింహాసనాధికారి అయ్యే విశేషాత్మలకు, సదా సుఖం ఇచ్చే మరియు సుఖం తీసుకునే మాస్టర్ సుఖసాగరులైన ఆత్మలకు, సదా సంతోషంలో ఉండేటువంటి మరియు సంతోషం ఇచ్చేటటువంటి మాస్టర్ దాత పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తపస్సుకి ప్రత్యక్షఫలం - సంతోషం .... 26-10-91

అవ్యక్త బాప్‌దాదా తన తపస్వీరాజ్ పిల్లలతో అన్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క తపస్వీరాజ్ పిల్లలందరినీ చూస్తున్నారు. తపస్వీలు కూడా మరియు రాజ్యాధికారులు కూడా అందువలనే తపస్వీరాజులు. తపస్సు అంటే రాజ్యాధికారి అవ్వటం. తపస్సు రాజుగా చేస్తుంది మరయితే అందరు రాజు అయ్యారు కదా! తపస్సు యొక్క బలం ఏ ఫలాన్నిస్తుంది? ఆధీనం నుండి అధికారిగా అంటే రాజుగా చేస్తుంది అందువలనే తపస్సు ద్వారా రాజ్యభాగ్యం లభిస్తుంది అనే మహిమ ఉంది. ఎంత శ్రేష్టభాగ్యం! ఇటువంటి భాగ్యం మొత్తం కల్పంలో ఎవరికీ లభించదు. ఎంత గొప్ప భాగ్యం అంటే భాగ్యవిధాతనే మీ

Created by Universal Document Converter